# అల్లరి

ALLARI



## పెద్దల మాట



మీ మొదటి విజయం తర్వాత విశ్రాంతి తీసుకోకండి. ఎందుకంటే, మీరు రెండోసారి విఫలమైతే.. మీ మొదటి విజయం కేవలం అదృష్టమే అని హేళన చేయడానికి ఎన్నో పెదవులు వేచి చూస్తుంటాయి.

**- ఏపీజే అబ్దుల్ కలాం**

## దారి చూపండి



**కింద ఉన్న తల్లి డైనోసర్..**
**పైన ఉన్న బుల్లి డైనోసర్ దగ్గరికి చేరే దారి చూపండి.**

## దోస్తానా

హిందీ కథ

... పత్తిపాక మోహన్

**ఒక చెరువు** కాడ ఒక తాబేలు ఉంటుండె. ఆన్నే ఉండే నక్క.. గీ తాబేలుకు దోస్తు. ఇద్దరూ కల్శి మెల్శి తిరిగెటోళ్లు. కలిశే ఆడుకునేటోళ్లు. ఒక పారి రెండు ఆడుకుంటుండంగా.. మెల్లమెల్లగా ఒక చిరుతపులి ఆడికచ్చింది. దాన్ని సూడంగానే నక్క లంకెవెట్టి ఆడికెల్లి పారిపోయింది. తాబేలు మెల్లమెల్లగ నడుత్తదాయె! దాంతోని చిరుతపులచ్చి.. ఆ తాబేలును దొర్కవట్టింది. ఆయింత ఆంబుక్క వెడుదామని.. నోట్లె వెట్టుకున్నది. అయితే.. తాబేలుకు డిప్ప ఉండుట్ల చిరుతపులికి దంగలే. ఆన్నే శెట్టు కింద కూసొని.. పంజాతోని గొట్టి జూశింది. ఆ డిప్ప పలుగలే. మల్ల నోట్లె వెట్టుకొని మెల్లమెల్లగ కోరలతోని కొరికి సూశింది. ఉహూ! ఎంతట్లకు దంగలే! చిరుతపులి పరేశాన్ జూశిన నక్క.. ఎట్లనన్న తన దోస్తును కాపాడాల్నని అనుకున్నది. దూరం నుంచే.. ''ఆ తాబేలు డిప్ప ఎట్ల పలగొట్టాల్నో.. నాకు ఎరికే!'' అన్నది. ''ఎట్ల!?'' అని అడిగింది చిరుత. ''ఏం లేదు.. దాన్ని నీళ్లల్ల పారెయ్యి! కొంచెం శేపటికి మంచిగ నానుతది. మెత్తగైతది. అటెన్క ఒక్క దెబ్బకే పలుగుతది!'' అంట జెప్పింది. తెలివిదక్వ చిరుతపులి.. నక్క మాటలు నిజమేనని నమ్మింది. తాబేలును నీళ్లల్లకు ఇశిరేశింది. దొరికిందే లెక్క అనుకొని.. తాబేలు నీళ్లల్ల మునిగి, చిరుతపులికి దొర్కకుంట వోయింది.



## మీకు తెలుసా?



బుల్లి ఎలుగుబంటిలా కనిపించే 'కోలా' అనే జంతువును చూసే ఉంటారు. ఆస్ట్రేలియాలో ఎక్కువగా కనిపించే ఈ జీవి వేలిముద్రలు.. మనుషుల వేలిముద్రలకు చాలా దగ్గరగా ఉంటాయట. ఎంతలా అంటే.. నేర పరిశోధనల్లో కోలా జంతువుల వేలి ముద్రలను కూడా మనుషుల వేలి ముద్రలే అని పోలీసుల పొరబడేంతగా!

## చెప్పుకోండి

- ఏరు మీద మిరపచెట్టు. నాకు కనిపిస్తుంది కానీ, నీకు కనిపించదు?

  **- బొట్టు**

- వెలుతురు ఉన్నప్పుడే దర్శనమిస్తాను. చీకటి పడితే.. కనుమరుగవుతాను?

  **- నీడ**

- ఆకుల్లేని అడవిలో జీవంలేని జంతువు. జీవం ఉన్న ప్రాణులను వేటాడుతుంది?

  **- దువ్వెన**

## టంగ్ ట్విస్టర్స్

Fuzzy Wuzzy was a bear.
Fuzzy Wuzzy had no hair. Fuzzy
Wuzzy wasn't very fuzzy, was he?

## పద్యం - భావం



**పసుల వన్నె వేరు పాలెల్ల ఒక్కటి**
**పుష్పజాతి వేరు పూజ ఒకటి**
**దర్శనంబులారు దైవంబు ఒక్కటి**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** పశువులు వేరువేరు రంగులలో ఉన్నప్పటికీ.. అవి ఇచ్చే పాలు మాత్రం తెల్లగానే ఉంటాయి. పువ్వులు వేరువేరు రంగులతో ఉన్నా.. పూజకు వినియోగపడటంలో అవన్నీ ఒక్కటే! అలాగే, వర్ణాల వేరైనా.. మనుషులంతా ఒక్కటే.